RNI NO. TELTEL2010/34557
www.deshatimes.in

# దేశ టైమ్స్
DESHA TIMES

తెలుగు దిన పత్రిక
నిజం.. నిర్భయం.. నిరంతరం

నల్గొండ | జులై 11 మంగళవారం 2026 | సంపుటి : 16 | సంచిక : 188 | పేజీలు : 4 | వెల రూ. 2.00/- | ఎడిటర్ : సయ్యద్ పాష

NALGONDA | TUESDAY AUGUST 11 2026 | VOL:16 | ISSUE: 188 | PAGES:4 | Rs. 2:00 | EDITOR:SAYED PASHA

దేశ టైమ్స్
DESHA TIMES
16 సంవత్సరాలుగా వెలువడుతున్న "దేశ టైమ్స్" తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాలు, మరియు మండలాల వారీగా విలేకరులు కావలెను..
సెల్ నెంబర్: 9849758280

# వర్షాల కోసం వరుణ యాగం..
## సతీసమేతంగా పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

- తెలంగాణలో వర్షాల కోసం ప్రభుత్వం మహా వరుణ యాగం
- నాగార్జున సాగర్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతుల పూజలు
- ఎల్ నినో ప్రభావం, తగ్గిన జలమట్టాల నేపథ్యంలో ప్రత్యేక క్రతువు
- యాదగిరిగుట్ట పండితుల ఆధ్వర్యంలో 11 హోమగుండాలతో యాగం




రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, జలాశయాలు జలకళను సంతరించుకోవాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం సోమవారం 'మహా వరుణ యాగం' నిర్వహించింది. నాగార్జున సాగర్ సమీపంలోని కృష్ణా తీరంలో ఉన్న విజయ విహార్ వేదికగా ఈ క్రతువును శాస్త్రోక్తంగా జరిపించారు. యాగం ముగింపు సందర్భంగా నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

(మిగతా 2వ పేజీలో..)

## జార్ఖండ్ లో విద్యార్థులపై లాఠీచార్జ్..ఖండించిన రాహుల్ గాంధీ



పోటీ పరీక్షల పేపర్ లీక్ లను వ్యతిరేకిస్తూ జార్ఖండ్ లో విద్యార్థులు ఆ రాష్ట్ర అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. విధాన సభవైపు సాగుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. ఈ సంఘటనపై తాజాగా ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా స్పందించారు. శాంతియుత నిరసన అనేది ఒక హక్కు అని, జార్ఖండ్‌లో నిరసన చేస్తున్న విద్యార్థులపై బలప్రయోగం చేయడాన్ని రాహుల్ గాంధీ సోమవారం ఖండించారు."జార్ఖండ్‌లో నిరసన చేస్తున్న విద్యార్థులపై బలప్రయోగం చేయడం తప్పు. విద్యార్థులకు శాంతియుత నిరసన తెలిపే హక్కు ఉంది, చర్చల ద్వారా మాత్రమే పరిష్కారాలు లభిస్తాయి," అని గాంధీ ఈలో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో రగడ: మంత్రి పొంగులేటి వర్సెస్ పాడి కౌశిక్ రెడ్డి


- హన్మకొండ జిల్లా కమలాపూర్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో ఉద్రిక్తత
- మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్‌తో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వాగ్వాదం
- గత ప్రభుత్వంపై విమర్శలు చేయడంతో వేదికపైనే అభ్యంతరం తెలిపిన ఎమ్మెల్యే
- ప్రభుత్వ వేదికపై రాజకీయాలు వద్దంటూ మంత్రులకు హితవు
- ఇరువర్గాల నినాదాలతో జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దిన పోలీసులు

2



## విద్యార్థుల నిరసనలపై అమిత్ షా మాట్లాడతారు.. పార్లమెంట్‌లో కేంద్రం హామీ

- విద్యార్థులపై పోలీసుల చర్యపై పార్లమెంట్‌లో మాట్లాడనున్న అమిత్ షా
- ఈ అంశంపై పూర్తిస్థాయి చర్చకు సిద్ధమైనట్లు ప్రభుత్వం ప్రకటన
- జూన్ 20న ఢిల్లీలో విద్యార్థుల నిరసన
- వారిపై పోలీసుల చర్యలను తీవ్రంగా తప్పుబట్టిన ప్రతిపక్షాలు
- పెల్లెట్ గన్స్ వాడినట్లు వచ్చిన వార్తలపై అభ్యంతరం



ఢిల్లీలో విద్యార్థులపై పోలీసుల చర్యలపై పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా సమాధానం ఇవ్వనున్నారు. ఈ

(మిగతా 2వ పేజీలో..)

## తమిళనాడు రాష్ట్ర గీతంపై అసెంబ్లీ తీర్మానం.. అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలిపిన సీఎం విజయ్

- ప్రభుత్వ కార్యక్రమాల్లో మొదటగా 'తమిళ తాయ్ వాళ్తు'ను పాడాలని అసెంబ్లీలో తీర్మానం
- సీఎం విజయ్ ప్రవేశపెట్టిన తీర్మానానికి డీఎంకే, అన్నాడీఎంకే సహా అన్ని పార్టీల మద్దతు
- ఇది తమిళ అస్తిత్వానికి దక్కిన చారిత్రక గౌరవమని పేర్కొన్న సీఎం విజయ్

తమిళనాడు శాసనసభ సోమవారం ఒక చారిత్రక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్రంలోని ప్రభుత్వ విభాగాలు, విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వహించే అధికారిక కార్యక్రమాలను ఇకపై తప్పనిసరిగా రాష్ట్ర

(మిగతా 2వ పేజీలో..)



## నర్సంపేట మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెడతాం : కేటీఆర్

ఎంతకాలం బతికినం అనేది కాదు.. ఎట్లా బతికినం అనేది ముఖ్యం : అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభకు హరీశ్ రావుతో కలిసి హాజరయ్యారు. పెద్ది చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పెద్ది సుదర్శన్ రెడ్డి

(మిగతా 2వ పేజీలో..)



## జార్ఖండ్‌లో ఉద్రిక్తత..విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్

హైదరాబాద్: జార్ఖండ్‌లో నిరసన చేపడుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో పాటు వాటర్ కెనాన్‌లు ప్రయోగించారు. జార్ఖండ్‌లో నియామక పరీక్షలలో జరిగిన

2



## 2027 నాటికి భూముల రీసర్వే పూర్తి చేస్తాం: సీఎం చంద్రబాబు

- ఏలూరు జిల్లా కలిదిండిలో 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమం
- కొత్త పట్టాదారు పాస్‌బుక్కులు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ రికార్డుల తప్పులను సరిదిద్దుతామని వెల్లడి
- బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్‌తో పటిష్ఠమైన భద్రతా ఫీచర్లతో కొత్త పాస్‌బుక్కులు
- రెవెన్యూ సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ఏకైక ఎజెండా అని స్పష్టం



రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని, 2027 నాటికి భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి, ప్రభుత్వ అధికారిక చిహ్నంతో కూడిన పట్టాదారు పాస్‌బుక్కులను రైతులకు, భూ యజమానులకు అందిస్తామని

(మిగతా 2వ పేజీలో..)

తెలుగు దినపత్రిక
దేశటైమ్స్
సత్యం కోసం .... సమాజం కోసం

## తమిళనాడు రాష్ట్ర గీతంపై అసెంబ్లీ తీర్మానం.. అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలిపిన సీఎం విజయ్

గీతమైన 'తమిళ తాయ్ వాళ్తు'తోనే ప్రారంభించాలని ఈ తీర్మానం స్పష్టం చేస్తోంది. ముఖ్యమంత్రి విజయ్ సభలో ఈ ప్రత్యేక తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, డీఎంకే, అన్నాడీఎంకే, కాంగ్రెస్, బీజేపీ సహా సభలోని అన్ని పక్షాలు దీనికి సంపూర్ణ మద్దతు తెలిపాయి. అనంతరం మూజువాణి ఓటింగ్ ద్వారా ఈ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందినట్లు స్పీకర్ జె.సి.డి. ప్రభాకర్ ప్రకటించారు. ఈ నిర్ణయంపై ముఖ్యమంత్రి విజయ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, మద్దతు తెలిపిన అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు. ఇది తమిళ అస్తిత్వానికి, భాషా గౌరవానికి దక్కిన చారిత్రక విజయమని ఆయన అభివర్ణించారు. "తమిళం కేవలం ఒక భాష కాదు, అది ఒక ఆలోచన, సంస్కృతి, నాగరికత, జీవన విధానం, చైతన్యం" అని ఆయన పేర్కొన్నారు. 1891లో మనోన్మణియం సుందరనార్ రచించిన 'మనోన్మణియం' నాటకం నుంచి ఈ గీతాన్ని స్వీకరించారు. 1970 నుంచే ప్రభుత్వ కార్యక్రమాల్లో దీనిని ఆలపిస్తున్నప్పటికీ, 2021లో అధికారికంగా రాష్ట్ర గీతంగా గుర్తించారు. ఈ తీర్మానం అమలుకు ఎలాంటి బాహ్య అనుమతులు అవసరం లేదని స్పీకర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో 'వందేమాతరం' గీతాన్ని మొదటగా ఆలపించాలని జూలై 9న కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సూచనలు జారీ చేసిన నేపథ్యంలో ఈ తీర్మానం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల మనోన్మణియం సుందరనార్ విశ్వవిద్యాలయంలో జరిగిన స్నాతకోత్సవంలో ఇతర గీతాల తర్వాత 'తమిళ తాయ్ వాళ్తు'ను పాడటం రాష్ట్రంలో రాజకీయ వివాదానికి దారితీసింది. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం భాషా, సాంస్కృతిక హక్కులను పునరుద్ఘాటిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది.

## నర్సంపేట మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెడతాం : కేటీఆర్

అంతిమయాత్రకు వేలాది మంది తరలివచ్చారు. లక్షకు పైగా మంది 12 గంటల పాటు వర్షం పడుతున్నా ఎక్కడికి వెళ్లకుండా అంతిమయాత్రలో పాల్గొన్నారుఆయన ఎలాంటి వ్యక్తో తెలుపడానికి ఇదే నిదర్శమన్నారు. పెద్ది కోరుకున్నట్లు వచ్చే రెండేండ్లలో అధికారంలోకి వస్తామన్నారు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత నర్సంపేటలోని మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెడతామన్నారు. భవిష్యత్ తరాలు గుర్తు చేసుకునే విధంగా ఘన నివాళులు అర్పిద్దామన్నారు.

## విద్యార్థుల నిరసనలపై అమిత్ షా మాట్లాడతారు.. పార్లమెంట్‌లో కేంద్రం హామీ

మొదటి పేజీ తరువాయి)

అంశంపై ప్రభుత్వం పూర్తిస్థాయిచర్చకు సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సోమవారం ప్రకటించారు. దీంతో కొన్నిరోజులుగా కొనసాగుతున్న పార్లమెంట్ ప్రతిష్ఠంభనకు తెరపడే అవకాశం కనిపిస్తోంది. విద్యార్థుల ఆందోళనకు సంబంధించిన అన్ని అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రిజిజు తెలిపారు. ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశానికీ ప్రభుత్వం సమాధానం ఇస్తుందని చెప్పారు. ముఖ్యంగా హోంమంత్రి అమిత్ షా సభలో ఈ అంశంపై స్పందిస్తారని స్పష్టం చేశారు. అయితే అమిత్ షా ప్రకటన సమయంలో ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించకూడదని రిజిజు కోరారు. హోంమంత్రి సమాధానాన్ని పూర్తిగా వినాలని సూచించారు. చర్చ మొదలైన తర్వాత ప్రతి అంశంపైనా విస్తృతంగా మాట్లాడవచ్చని చెప్పారు. జూన్ 20న ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థుల నిరసనపై పోలీసులు తీసుకున్న చర్యలను ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. విద్యార్థులపై పోలీసులు అతిగా వ్యవహరించారని ఆరోపిస్తున్నాయి. పెల్లెట్ గన్స్ వాడినట్లు వచ్చిన వార్తలపైనా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఈ చర్యలు అమిత్ షా ఆదేశాలతో జరిగాయని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అమిత్ షా నుంచి సమాధానం కోరుతూ ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభ, రాజ్యసభలో వరుసగా నిరసనలు చేపడుతున్నారు. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే నినాదాలతో కార్యకలాపాలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. పార్లమెంట్ గేట్ల వద్ద కూడా ప్రతిపక్షాల నిరసనలు కొనసాగుతున్నాయి.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో రగడ: మంత్రి పొంగులేటి వర్సెస్ పాడి కౌశిక్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి)

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలో సోమవారం నిర్వహించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. మంత్రుల ప్రసంగాలపై స్థానిక హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇరుపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవంతో పాటు, లబ్ధిదారులకు పట్టాల పంపిణీ నిమిత్తం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం పనులను అసంపూర్తిగా వదిలేసిందని, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించి పనులను పూర్తి చేసి, లబ్ధిదారులకు ఇళ్లను అందిస్తోందని వారు పేర్కొన్నారు. మంత్రుల వ్యాఖ్యలపై అదే వేదికపై ఉన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తక్షణమే స్పందించారు. ఈ ఇళ్లను నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వమని, మంత్రులు వాస్తవ విరుద్ధమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "అబద్ధాలు చెప్పవద్దు.. కేవలం నిజాలే మాట్లాడండి. ఇది రాజకీయాలు చేసే వేదిక కాదు, ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన చోటు" అని ఆయన పేర్కొన్నారు. అధికారిక ప్రభుత్వ కార్యక్రమంలో రాజకీయ విమర్శలు చేయడం సరికాదని మంత్రులపై ఆగ్రహం వెలిబుచ్చారు. ఈ క్రమంలో ఇరు పార్టీల కార్యకర్తలు, మద్దతుదారులు పరస్పరం నినాదాలు చేసుకోవడంతో అక్కడ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలను అక్కడి నుంచి పంపించి వేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# వర్షాల కోసం వరుణ యాగం.. సతీసమేతంగా పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది రుతుపవనాలు బలహీనంగా ఉండటం, ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో ప్రభుత్వం ఈ యాగానికి శ్రీకారం చుట్టింది. ఉదయం నుంచి సాగిన ఈ క్రతువులో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు కూడా పాల్గొన్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన 108 మంది రుత్విక్కులు, వేద పండితుల పర్యవేక్షణలో 11 హోమ గుండాలతో ఈ యాగాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రస్తుతం నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.045 టీఎంసీలు కాగా, కేవలం 145.65 టీఎంసీల మేర మాత్రమే నీరు నిల్వ ఉంది. రిజర్వాయర్ గరిష్ఠ నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం ఇది సుమారు 518 అడుగుల వద్దే కొనసాగుతోంది. గత ఏడాది ఇదే సమయానికి జలాశయం నిండుకుండలా ఉందని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి, కృష్ణా, గోదావరి నదులు పరవళ్లు తొక్కాలని, చెరువులు నిండి అన్నదాతల పంటలు పచ్చగా ఉండాలన్న సంకల్పంతో ఈ యాగం నిర్వహించినట్లు ప్రభుత్వం అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. దేవాదాయ శాఖ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది.

# 2027 నాటికి భూముల రీసర్వే పూర్తి చేస్తాం: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రెవెన్యూ సంబంధిత సమస్యలను పరిష్కరించడమే తమ కూటమి ప్రభుత్వ ఏకైక ఎజెండా అని ఆయన పునరుద్ఘాటించారు. సోమవారం ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గంలోని కలిదిండిలో జరిగిన 'మీ భూమి--మీ హక్కు' పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లజర్ల దుర్గాభవాని అనే మహిళా రైతుకు అధికారిక చిహ్నంతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌బుక్‌ను అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో సీఎం మాట్లాడుతూ.. కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న డబుల్ ఇంజిన్ ప్రభుత్వం బుల్లెట్ వేగంతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందన్నారు. రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులకు కేటాయించిన భూములను సెక్షన్ 22-ఏ పరిధిలో పెట్టి ఇబ్బందులకు గురిచేస్తే, తమ ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరించి వారికి పట్టాలు అందించిందని గుర్తుచేశారు.

గత ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు

2019-2024 మధ్య గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం రెవెన్యూ రికార్డులను తీవ్రంగా దెబ్బతీసిందని చంద్రబాబు ఆరోపించారు. భూములు, ఆస్తులను డిజిటల్‌గా 22-ఏ పరిధిలోకి తెచ్చి వివాదాలు సృష్టించారని మండిపడ్డారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భూ సమస్యలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తాయని తెలిపారు. ఈ నేపథ్యంలో భూ రికార్డులను శుభ్రపరిచి, క్రమబద్ధీకరించేందుకు 'రెవెన్యూ రికార్డ్స్ రిఫార్మ్స్ 2026'ను ప్రవేశపెట్టినట్లు వివరించారు.

పటిష్ఠ భద్రతతో కొత్త పాస్‌బుక్కులు

కొత్తగా జారీ చేస్తున్న పట్టాదారు పాస్‌బుక్కులలో కరెన్సీ నోట్లకు వినియోగించే తరహాలోనే పటిష్ఠమైన భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నామని సీఎం తెలిపారు. ఆస్తుల వివరాలను మార్చేందుకు వీలులేకుండా బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని, దీనికి అదనంగా క్యూఆర్ కోడ్ వంటి సాంకేతిక భద్రతా ఫీచర్లను పొందుపరిచామన్నారు. రైతుల సమక్షంలోనే రీసర్వే నిర్వహిస్తూ, వారి ఈ-కేవైసీ తీసుకున్నాకే గ్రామసభలు పెట్టి పారదర్శకంగా పాస్‌బుక్కులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 32.22 లక్షల పట్టాదారు పాస్‌బుక్కులు రైతులకు, భూ యజమానులకు అందజేశామని, రాబోయే ఏడు నెలల్లో 9,365 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 68.64 లక్షల పాస్‌బుక్కులు జారీ చేస్తామని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 41,000 ఎకరాలకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించడం ద్వారా 1.27 లక్షల మంది రైతులకు, పరిశ్రమలకు, ప్రజలకు లబ్ధి చేకూర్చామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, నిబంధనలు ఉల్లంఘిస్తే వారు సొంత పార్టీ వారైనా ఉపేక్షించేది లేదని గుంటూరు ఘటనను ఉదాహరణగా చూపిస్తూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు ట్రాక్టర్లను పంపిణీ చేసి, ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం సందర్శించారు.

# జార్ఖండ్‌లో ఉద్రిక్తత..విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్

మొదటి పేజీ తరువాయి)

అక్రమాలకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న వేలాది మంది యువత సోమవారం అసెంబ్లీకి ర్యాలీగా వెళ్లారు. విద్యార్థులను అడ్డుకునేందుకు పోలీసులు ముందస్తుగా బారికేడ్లను ఏర్పాటు చేశారు. అయితే విద్యార్థులు బారికేడ్లను దాటుకుని అసెంబ్లీ వైపు దూసుకువెళ్లేందుకు యత్నించడంతో పోలీసులు వాటర్ కెనాన్‌లు ప్రయోగించారు. పరీక్షల అక్రమాలకు నిరసనగా గత తొమ్మిది రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న 'జార్ఖండ్ లోక్‌తాంత్రిక్ క్రాంతికారీ మోర్చా' నేత దేవేంద్ర నాథ్ మహతో కూడా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. నిరవధిక నిరాహార దీక్ష? కారణంగా ఆయన 10.5 కిలోల బరువు తగ్గారు. అయినప్పటికీ ర్యాలీలో పాల్గొన్నారు. ఆయన జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ చిత్రపటాన్ని పట్టుకుని కనిపించారు. చర్చలతోనే పరిష్కారం కనుగొంటామని జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఆదివారం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఆదివారం ఆరోసారి విద్యార్థుల ప్రతినిధులతో ప్రభుత్వం చర్చలు జరిపింది. చర్చల అనంతరం 14వ జేపీఎస్సీ సంయుక్త సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షతో సహా మూడు పరీక్షలను రద్దు చేసేందుకు జార్ఖండ్ ప్రభుత్వం ఆదివారం అంగీకరించింది. అయినా విద్యార్థులు వెనక్కి తగ్గలేదు. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జేపీఎస్సీ)కి చెందిన ముగ్గురు సభ్యులు కూడా ఆదివారం రాజీనామా చేశారు. ప్రభుత్వంతో చర్చల సందర్భంగా విద్యార్థులు చేసిన పలు ప్రతిపాదనలకు ప్రభుత్వం అంగీకరించామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే జెఎస్ఎస్సి-సిజిఎల్ పరీక్ష?లో జరిగిన అవతవకలపై సిబిఐ విచారణ చేపట్టాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. సిబిఐ విచారణకు ఆదేశించేంత వరకు ఈ నిరసన కొనసాగుతుందని స్పష్టం చేశారు. నేడు అసెంబ్లీ మార్చ్‌కి పిలుపునిచ్చారు. దీంతో రాంచీలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బిజెపి విద్యార్థులను రెచ్చగొట్టేందుకు యత్నిస్తోందని జార్ఖండ్ మంత్రి ఇర్ఫాన్ అన్సారీ విమర్శించారు.



తెలుగు దినపత్రిక
దేశటైమ్స్
సత్యం కోసం .... సమాజం కోసం



# వైభవం కోల్పోయిన స్టేషన్ బోనకల్.. అభివృద్ధి జాడేది?

**నాడు జనసందోహంతో కళకళ.. నేడు గుంతల రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, ఆక్రమణలతో అవస్థలు । మూడు దశాబ్దాలుగా మారని రహదారి దుస్థితి । పట్టించుకోని పాలకులతో స్థానికుల ఆవేదన**

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 10 (దేశ టైమ్స్):**

ఒకప్పుడు బోనకల్ మండలంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రాంతం.. రైల్వే రాకపోకలు, బస్సుల సందడి, వ్యాపార కార్యకలాపాలతో నిత్యం కళకళలాడిన ప్రదేశం.. నేడు అదే ప్రాంతం మౌలిక వసతుల లేమితో సమస్యల వలయంలో చిక్కుకుంది. ఇదీ స్టేషన్ బోనకల్ ప్రస్తుత దుస్థితి. ఒకప్పుడు ప్రజల రాకపోకలతో సందడిగా కనిపించిన ఈ ప్రాంతం ఇప్పుడు గుంతల రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, ఆక్రమణలతో అవస్థలు పడుతోంది. అభివృద్ధి కోసం ఎన్నిసార్లు విన్నవించినా సమస్యలు పరిష్కారం కాకపోవడంపై స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మూడు దశాబ్దాలుగా ఇదే రోడ్డు.. ఇదే దుస్థితి**

స్టేషన్ బోనకల్ ప్రాంతంలోని ప్రధాన సీసీ రోడ్డు నిర్మించి సుమారు మూడు దశాబ్దాలు గడుస్తున్నా.. ఇప్పటికీ అదే రహదారిపై ప్రజలు రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. ఏళ్ల తరబడి మరమ్మతులు, పునర్నిర్మాణానికి నోచుకోకపోవడంతో రోడ్డు పూర్తిగా దెబ్బతింది. అడుగడుగునా గుంతలు, ఎగుడుదిగుడులతో ప్రయాణం కష్టంగా మారింది.వాహనదారులు గుంతలను తప్పించుకుంటూ వెళ్లాల్సి వస్తుండగా, పాదచారులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పనులపై వెళ్లేవారికి ఈ రహదారి మరింత ఇబ్బందికరంగా మారింది. దశాబ్దాలు మారుతున్నా.. రోడ్డు దుస్థితి మాత్రం మారడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వర్షం పడితే రోడ్డు కాదు.. కాలువే!**

రోడ్డు సమస్యకు తోడు డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం స్థానికులకు మరో పెద్ద సమస్యగా మారింది. వర్షం కురిసిన ప్రతిసారీ వర్షపు నీరు, మురుగునీరు రోడ్డుపైనే నిలిచిపోతున్నాయి. దీంతో ప్రధాన రహదారి కొద్దిసేపటికే జలమయంగా మారుతోంది.నీరు వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో రహదారిపై రోజుల తరబడి నీరు నిలిచే పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్న వర్షానికే రోడ్డే కాలువగా మారుతుండటంతో స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**విశాల రహదారి.. ఆక్రమణలతో కుచించుకుపోయిన వైనం**

గతంలో విశాలంగా ఉన్న ప్రధాన రహదారి ప్రస్తుతం ఆక్రమణల కారణంగా క్రమంగా కుచించుకుపోయింది. రహదారికి ఇరువైపులా ఏర్పడిన ఆక్రమణలు, అనధికార నిర్మాణాలు, రోడ్డు మార్జిన్ల వినియోగంతో వాహనాల రాకపోకలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి.ముఖ్యంగా రైల్వే స్టేషన్ వైపు వెళ్లే సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. రహదారి ఆక్రమణలను తొలగించి, రోడ్డు వెడల్పును పునరుద్ధరిస్తేనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులు చెబుతున్నారు.

**స్టేషన్‌కైనా.. పోలీస్‌స్టేషన్‌కైనా.. గురుకులానికైనా అవస్థలే**

ఈ ప్రాంతంలో రైల్వే స్టేషన్, పోలీస్‌స్టేషన్, గురుకుల పాఠశాల తదితర కీలక సంస్థలు ఉండటంతో నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. రైల్వే ప్రయాణికులతో పాటు పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉద్యోగులు సైతం రహదారి దుస్థితితో



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రజల రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతంలో కనీస మౌలిక వసతులు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు విమర్శిస్తున్నారు.



**నాడు బస్సుల సందడి.. నేడు వెలవెలబోతున్న ప్రాంతం**

ఒకప్పుడు స్టేషన్ బోనకల్ ప్రాంతం బస్సులు, రైళ్ల రాకపోకలతో పాటు వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలతో నిత్యం సందడిగా ఉండేది. సినిమా హాల్, బస్టాండ్, బ్యాంకులు, పోలీస్‌స్టేషన్, పాఠశాలలు తదితర సంస్థల కారణంగా ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు ఉండేది.అయితే కాలక్రమేణా పరిస్థితులు మారిపోయాయి. మౌలిక వసతుల అభివృద్ధి జరగకపోవడం, రహదారులు అధ్వానంగా మారడం, డ్రైనేజీ సమస్యలు పరిష్కారం కాకపోవడం, ఆక్రమణలు పెరగడంతో ప్రాంతం క్రమంగా తన పూర్వ వైభవాన్ని కోల్పోతోంది.

**పాలకులు స్పందించేదెప్పుడు?**

స్టేషన్ బోనకల్ ప్రాంత సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. పాత సీసీ రోడ్డును తొలగించి నాణ్యమైన కొత్త రహదారి నిర్మించాలని, శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, రహదారి ఆక్రమణలను తొలగించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.అలాగే రైల్వే స్టేషన్, పోలీస్‌స్టేషన్, గురుకుల పాఠశాల వైపు వెళ్లే మార్గాలను అభివృద్ధి చేసి, ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

**పూర్వ వైభవం తిరిగొచ్చేనా?**

ఒకప్పుడు బోనకల్ ప్రాంతంలో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలకు కేంద్రబిందువుగా నిలిచిన స్టేషన్ ప్రాంతం నేడు అభివృద్ధికి దూరమవుతోంది. గత వైభవాన్ని తిరిగి తీసుకురావాలంటే మాటలకే పరిమితం కాకుండా కార్యాచరణకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉంది.ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రహదారి, డ్రైనేజీ, ఆక్రమణలు, ట్రాఫిక్ సమస్యలపై సమగ్ర ప్రణాళిక రూపొందించి పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి స్టేషన్ బోనకల్ రూపురేఖలు మార్చాలని, లేదంటే ఒకప్పుడు వెలుగులు విరజిమ్మిన ఈ ప్రాంతం చరిత్ర పుటల్లోనే మిగిలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కోరుట్ల ఉమర్ మస్జిద్ ఖబ్రిస్తాన్ లో హైమాస్ లైట్స్ పనిచేయడం లేదు

**పట్టించుకోని కౌన్సిలర్, మున్సిపల్ కమిషనర్**

**తీవ్రంగా ఖండించిన ఎం ఐ ఎం వార్డ్ ఇంచార్జ్ అబ్దుల్ రహీం**

కోరుట్ల పట్టణంలోని నాలుగోవ వార్డ్ మోమిన్ పుర లో గల ముస్లిం మతానికి చెందిన మస్జిద్ ఏ ఉమర్ కలదు, ఇట్టి మస్జిద్ కాంపౌండ్ ఆవరణలో విశాల మైన ముస్లిం స్మశాన వాటిక ఖబ్రిస్తాన్ (బడా తకియ) కలదు, ఇట్టి ముస్లిం ఖబ్రిస్తాన్ లో స్ట్రీట్ లైట్స్ మరియు హైమాస్ లైట్స్ కలవు, ఇందులో దాదాపు 12 హై మాస్ లైట్స్ గత కొద్ది కాలం నుండి పనిచేయడం లేదు రాత్రి వేళల్లో చనిపోయిన ముస్లిం ప్రజలకు ఇట్టి ఖబ్రిస్తాన్ లో అంతిక్రియలు నిర్వహించుటకు గాను వచ్చే ప్రజలకు చీకటి వలన చాలా ఇబ్బందులు కలుగుచున్నవి, వర్షాకాలం ఉన్నందున ఇట్టి ఖబ్రిస్తాన్ లో పిచ్చి మొక్కలు ఎక్కువగా అవడం వలన పాములు విషపు పురుగుల భయానికి ఇట్టి స్మశాన వాటికలో వెళ్లడానికి ముస్లిం ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు, ఇట్టి విషయమై వార్డ్ కౌన్సిలర్ గారికి తెలియజేసిన కానీ వారి తరఫున ఎలాంటి స్పందన లేదు మరియు ఇట్టి విషయమై 4వ వార్డ్ ఎంఐఎం పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ రహీం పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ రఫీ గారి ఆదేశాల మేరకు స్వయంగా మునిసిపల్ కమిషనర్ కోరుట్ల గారికి సంప్రదించగా వారి తరఫున కూడా ఎలాంటి స్పందన లేదని మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ మరియు కమిషనర్ తీరుపట్ల అబ్దుల్ రహీం తీవ్రంగా ఖండిస్తూ ప్రజా సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోని ప్రజలకు సహాయ సహకారాలు అందించే వారి తీరు ఇలా ఉంటే సామాన్య ప్రజల జీవితాలు ఎలా బాగుపడతాయని వీరి నిర్లక్ష్యం కేవలం వార్డ్ కి సంబంధించిన స్మశాన వాటికకు కాదని ఇది కోరుట్ల పట్టణ



ముస్లిం సమాజాం పట్ల నిర్లక్ష్యమని ఆయన అన్నారు, ప్రజల సమస్యలు పరిష్కరించే హోదాలో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించకుండా గాలికి వదిలేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్, కమిషనర్ ఇకనైనా తమ ఆలోచనలను మార్చుకొని ముస్లిం ఖబ్రిస్తాన్ లో నీ హై మాస్ లైట్స్ అమార్చాలని, ఖబ్రిస్తాన్ ఆవరణలో గల పిచ్చి మొక్కలను తొలగించాలని మరియు పట్టణ ప్రజలు కు మంచి సేవలు అందించాలని వారి సమస్యల పట్ల తక్షణమే చర్యలు చేపడుతూ వారికి సకాలంలో సేవలు అందించాలని లేనియెడలో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ రఫీ గారి నాయకత్వంలో ఎం ఏ రహీం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## కందగిరి లక్ష్మీనరసింహ స్వామి చరిత్ర అక్షరరూపం.పుస్తకం,సీడీ

**ఆవిష్కరణకు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్**

**మహబూబాబాద్/మరిపెడ,ఆగస్టు 10 (దేశటైమ్స్)**



మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కందికొండ గ్రామంలోని శ్రీ కందగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి ఆధ్యాత్మిక చరిత్రను భావితరాలకు అందించేందుకు రూపొందించిన పుస్తకం,సీడీ ఆవిష్కరణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మరిపెడలోని ఎమ్మెల్యే గెస్ట్‌హౌస్‌లో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్‌ను కందికొండ గ్రామ సర్పంచ్ తొడ్సు నాగార్జున,జంగాల నరసింహారావు, జంగాల విజయ్‌కుమార్,జంగాల ఉపేందర్ తదితర గ్రామ ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఆగస్టు 15న కందగిరి గుట్ట వద్ద జరగనున్న ఆవిష్కరణ సభకు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ తొడ్సు నాగార్జున మాట్లాడుతూ,మా కందికొండ గ్రామానికి గుట్టపై కొలువుదీరిన కందగిరి లక్ష్మీనరసింహ స్వామి వారే కులదైవం.తరతరాలుగా మా గ్రామ ప్రజలు స్వామిని కొలుస్తూ వస్తున్నాం.ఈ చరిత్రను కేవలం మాటల్లోనే కాకుండా పుస్తకం,సీడీ రూపంలో నిలిపితే భవిష్యత్ తరాలకు ఉపయోగపడుతుందని నిర్వాహకులతో కలిసి ఈ ప్రయత్నం చేశాం అని అన్నారు.ఆలయ అర్చకులు జంగాల నరసింహారావు మాట్లాడుతూ,కందగిరిపై వెలసిన స్వామి వారు భక్తుల కోరికలు తీర్చే కల్పవృక్షం.కష్టంలో ఉన్నవారికి అండగా నిలిచే దైవం.స్వామి వారి మహిమలు,ఆలయ విశిష్టతను ఈ సీడీ ద్వారా ప్రతి ఇంటికి తీసుకెళ్లాలనేదే మా ఆశయం అని తెలిపారు.గ్రామ పెద్ద జంగాల విజయ్‌కుమార్ మాట్లాడుతూ,ఈ పుస్తకంలో స్వామి వారి ఆవిర్భావ కథ,ఆలయ నిర్మాణం,ఇక్కడ జరిగే ఉత్సవాలు,పూజా విధానాలన్నీ వివరంగా ఉన్నాయి.దూర ప్రాంతాల్లో ఉన్న భక్తులు కూడా స్వామి చరిత్రను తెలుసుకునేందుకు ఇది ఉపయోగపడుతుందని అన్నారు.

స్వామివారి చరిత్ర–క్లుప్తంగా:


పురాణాల ప్రకారం కందగిరి గుట్టపై స్వయంభువుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఎంతో పురాతనమైనది.భక్తుల నమ్మకం ప్రకారం ఇక్కడి స్వామిని నిష్టతో పూజిస్తే అప్పుల బాధలు తొలగి,సంసార సుఖాలు కలుగుతాయని చెబుతారు.ప్రతి సంవత్సరం నరసింహ జయంతి,వైశాఖ శుద్ధ తదియ రోజున ఇక్కడ ప్రత్యేక పూజలు,అన్నదానాలు జరుగుతాయి.గుట్ట చుట్టూ ప్రకృతి రమణీయత,ప్రశాంత వాతావరణం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తాయని,మనుసులో ఉన్న భాధలు తొలిగిన అనుభూతి కలుగుతుందని,స్వామివారిని దర్శించుకున్న వారికి ఎలాంటి భాధలు ఉన్న తొలిగి పోతాయని స్వామీ దర్శనానికి వచ్చిన భక్తులు చెపుతారని అన్నారు.స్వామి వారి దర్శనానికి మహబూబాబాద్,వరంగల్ తో పాటు పొరుగు జిల్లాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ మాట్లాడుతూ,ఆగస్టు 15న మధ్యాహ్నం 12 గంటలకు కందగిరి గుట్ట వద్ద జరిగే ఆవిష్కరణ సభకు హాజరై పుస్తకం,సీడీని ఆవిష్కరిస్తాను.భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు విజయవంతం చేయాలి అని అన్నారు.ఆగస్టు 15న జరిగే ఆధ్యాత్మిక ఆవిష్కరణ కార్యక్రమానికి భక్తులు,గ్రామ ప్రజలు,ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు...

## మామిళ్లగూడెం నుంచి ఐసీఐసీఐ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్‌గా అఖిల నాగరమ్య

**మధ్యతరగతి కుటుంబం నుంచి ఉన్నత స్థాయికి.. క్రమశిక్షణ, పట్టుదలతో విజయ శిఖరాలకు**

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 10 (దేశ టైమ్స్):**

మామిళ్లగూడెంకు చెందిన అర్వపల్లి నగేష్––శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె అర్వపల్లి అఖిల నాగరమ్య ఐసీఐసీఐ బ్యాంక్‌లో డిప్యూటీ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించారు. చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి, క్రమశిక్షణతో ముందుకు సాగిన ఆమె ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి ఈ స్థాయికి చేరుకున్నారు.అఖిల నాగరమ్య 1 నుంచి 10వ తరగతి వరకు మామిళ్లగూడెంలోని మాంటిస్సోరి ప్రైవేట్ స్కూల్‌లో, ఇంటర్‌ను సాహితి జూనియర్ కాలేజీలో పూర్తి చేశారు. అనంతరం గుంటూరులోని మాస్టర్ మైండ్స్ కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించారు.ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కుమార్తె చదువుకు తల్లిదండ్రులు అండగా నిలిచారు. వారి ప్రోత్సాహం, అఖిల నాగరమ్య కృషి, పట్టుదలతో నేడు ప్రతిష్ఠాత్మక బ్యాంకులో ఉన్నత ఉద్యోగాన్ని సాధించారు.అఖిల నాగరమ్య విజయం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆమె విజయం నేటి యువతకు స్ఫూర్తినిస్తోంది.



తెలుగు దినపత్రిక
దేశ టైమ్స్
సత్యం కోసం .... సమాజం కోసం

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారీ ర్యాలీ, రాస్తారోకో

**కార్మిక, కర్షక, ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: ప్రజా సంఘాల నాయకులు**

**మహబూబాబాద్/మరిపెడ, ఆగస్టు 10:(దేశ టైమ్స్)**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మరిపెడ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. కార్మికులు, రైతులు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వ్య.కా.సా. జిల్లా ప్రధాన కార్యదర్శి అల్వాల వీరయ్య, సీఐటీయూ, ఏఐకేఎస్, కేవీపీఎస్ నాయకులు గుండగాని మధుసూదన్, జిల్లా లచ్చన్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలోని కార్మికులు, కర్షకులు, సామాన్య ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తూ కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను ధారాదత్తం చేస్తున్నాయని విమర్శించారు. కార్మికుల హక్కులను పరిరక్షించడంతో పాటు వారికి రాజ్యాంగబద్ధంగా కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా పనిచేస్తున్న స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారికి కనీస వేతనంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా సదుపాయాలను కల్పించాలని కోరారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య, ఇతర కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి**

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరతను తక్షణమే పరిష్కరించాలని నాయకులు అన్నారు. అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, అవసరమైన మేరకు ఉపాధ్యాయులను నియమించడంతో పాటు అదనపు తరగతి గదులను నిర్మించాలని కోరారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అటెండర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీలకు తగిన నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని కోరారు.



ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**స్థానిక సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు**

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన సర్వేల్లో అనేక స్థానిక సమస్యలు వెలుగులోకి వచ్చాయని నాయకులు తెలిపారు. మరిపెడ మండలం, మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే పరిష్కరించాలని కోరారు. గ్రామపంచాయతీలకు అవసరమైన నిధులు కేటాయించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం జైల్‌భరో కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించామని నాయకులు తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే దశలవారీగా మరిన్ని ఉద్యమాలు చేపట్టి సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, కుమ్మరికుంట్ల జ్యోతి, సీఐటీయూ నాయకులు నందిపాటి వెంకన్న, సీఐటీయూ మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కన్వీనర్ కొండ ఉప్పలయ్య, ఆశా యూనియన్ నాయకులు వడ్లకొండ ఉపేంద్ర, వాడపల్లి సుజాత, తాళ్ల శైలజ, రైతు సంఘం నాయకులు అల్లి శ్రీనివాస్‌రెడ్డి, నలబోలు లక్ష్మారెడ్డి, కేజీకేఎస్ నాయకులు గంధసిరి మహేష్, వ్య.కా.సా. నాయకులు తూము విజయ్, సీత వెంకన్న, పూలేపాక గణేష్, వీరంకుల తాడూరి, ఆవాజ్ సంఘం నాయకులు ఎస్.కె. షరీఫ్, ఎస్.కె. ఇమామ్ సాబ్, షమీనా, బాబూజీగూడెం నాయకుడు దిగజార్ల అంతయ్య, కేవీపీఎస్ నాయకులు బాణాల ఎల్లయ్య, వడ్లకొండ గంగరాజు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వలిగొండ ఆగస్టు10:(దేశ టైమ్స్)**

పట్టణ కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వచించారు అనంతరం కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్ సింగిల్ విండో మాజీ చైర్మన్ సూరకంటి వెంకటరెడ్డి మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి వలిగొండ మాజీ ఎంపిటిసి పల్సశీ రమేష్ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ అఫ్రోజ్ కొమురెల్లి సంజీవరెడ్డి మోటే నరసింహ సర్పంచ్ బొడిగే లింగస్వామి మాజీ సర్పంచ్ గంగారం రమేష్ ఆకుల వెంకన్న బొడ్డుపల్లి కృష్ణ ఐటిపాముల సత్యనారాయణ నాయకులు కొండూరు వెంకటేశం బొల్లు కృష్ణ సోమనబోయిన సతీషు సోమనబోయిన రమేష్ బాలేశ్వర్ బలుగూరి నరేష్ రెడ్డి పోలేపాక సత్యనారాయణ,మండల సోషల్ మీడియా అధ్యక్షుడు కూచిమల్ల సుధాకర్, కాసుల పెద్దలు కాశమల్ల శేఖర్ నానమాల ఉప్పలయ్య చెవ్వ వెంకటేశం బూడిద పాపయ్య,కూచిమల్ల నాగేష్, నాగేందర్,పాపయ్య కుమార్ రమేష్ బత్తుల ఆంజనేయులు గుండు శేఖర్ బూడిద రాజు మండల నాయకులు సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## కందికొండ కాంగ్రెస్ అధ్యక్షుడిగా షేక్ పాషా ఏకగ్రీవం

**ఉపాధ్యక్షుడిగా బత్తుల వీరన్న**

**మహబూబాబాద్/కురవి, ఆగస్టు 10:(దేశ టైమ్స్)**



మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కందికొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా షేక్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా బత్తుల వీరన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కందికొండ గ్రామ సర్పంచ్ తొడ్సు నాగార్జున ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉమ మురళి నాయక్ ఆదేశాల మేరకు సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నూతన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన షేక్ పాషా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉమ మురళి నాయక్, గ్రామ సర్పంచ్ తొడ్సు నాగార్జున, పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు. షేక్ పాషా, బత్తుల వీరన్న ఏకగ్రీవ ఎన్నిక పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన వారిని అభినందించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## అపర భగీరధుడు మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి.

**(యాదాద్రి కరస్పాండెంట్):**

**(దేశ టైమ్సు) ఆగస్టు,10.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల్లా శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుజల దాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భువనగిరి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కొరకు కృషి చేసిన అపర భగీరథుడు పైల్లా శేఖర్ రెడ్డి అని అన్నారు. అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్ సింగిల్ విండో మాజీ చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి, గుట్టమాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి,కేశిరెడ్డి జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పల్సశీ రమేష్, పట్టణ అధ్యక్షులు మహమ్మద్ అఫ్రోజ్, బలుగూరి నరేష్ రెడ్డి, మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జెన్ జీ... యువశక్తి ఎనలేని శక్తి!

యువతే దేశ భవిష్యత్తు.. సృజనాత్మకతతో ప్రపంచానికి దిశానిర్దేశం

నేటి యువతే రేపటి భారతం. ఆలోచనలో వేగం.. ఆచరణలో చురుకుదనం.. సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు.. సరికొత్త ఆవిష్కరణలపై ఆసక్తి.. ఇవన్నీ కలగలిసిన తరం జెన్ జీ. అపారమైన యువశక్తి భారత్‌కు ఉన్న అతిపెద్ద బలం. ఈ శక్తిని సక్రమంగా వినియోగించుకోగలిగితే దేశాభివృద్ధి వేగం మరింత పెరగడం ఖాయం. భారత్ ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశాల్లో అగ్రస్థానంలో ఉంది. 15 నుంచి 29 ఏళ్ల మధ్య వయసున్న యువత దేశ జనాభాలో సుమారు 27 శాతం. వీరి సంఖ్య 37.1 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. మరోవైపు 35 ఏళ్లలోపు వయసున్నవారు దేశ జనాభాలో దాదాపు 65–66 శాతం వరకు ఉన్నారు. అంటే భారత్ నేడు యువదేశం. దేశ సగటు వయసు కూడా కేవలం 28–29 ఏళ్ల మధ్యే ఉండటం విశేషం.

యువతే అభివృద్ధికి చోదకశక్తి...

ఏ దేశానికైనా మానవ వనరులే అత్యంత విలువైన సంపద. ముఖ్యంగా విద్యావంతులైన యువత దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తుంది. విజ్ఞానం, సాంకేతికత, పరిశోధన, పారిశ్రామిక రంగం, సేవలు, వ్యవసాయం.. ఇలా ప్రతి రంగంలోనూ యువత కీలక పాత్ర పోషించగలదు. విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకున్న యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడటమే కాకుండా.. ఉద్యోగాలను సృష్టించే స్థాయికి ఎదగాలి. స్టార్టప్‌లు, నూతన ఆవిష్కరణలు, డిజిటల్ సేవలు, కృత్రిమ మేధ, అంతరిక్ష పరిశోధన వంటి ఆధునిక రంగాల్లో యువత ఇప్పటికే తమ ప్రతిభను చాటుతోంది.

గ్రామీణ యువతే మరో పెద్ద బలం...

భారత్‌లో యువ జనాభాలో గణనీయమైన భాగం గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తోంది. సుమారు 64 శాతం మంది యువత గ్రామీణ ప్రాంతాల్లో ఉండగా, దాదాపు 36 శాతం మంది పట్టణ ప్రాంతాల్లో ఉన్నారు. గ్రామీణ యువతకు నాణ్యమైన విద్య, నైపుణ్య శిక్షణ, డిజిటల్ సౌకర్యాలు, ఉపాధి అవకాశాలు అందితే దేశ అభివృద్ధిలో వారి భాగస్వామ్యం మరింత పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లోని యువత ప్రతిభకు సరైన వేదిక లభిస్తే.. వ్యవసాయం నుంచి సాంకేతిక రంగం వరకు అనేక కొత్త మార్గాలను చూపించగలరు. గ్రామీణ భారతాన్ని ఆధునిక భారతంగా మార్చడంలో యువశక్తి కీలకంగా మారుతుంది.

జనాభా ప్రయోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

యువ జనాభా అధికంగా ఉండటం భారత్‌కు ఒక గొప్ప అవకాశమే అయినా.. దాన్ని సద్వినియోగం చేసుకోవడం అత్యంత కీలకం. భవిష్యత్తులో 15–29 ఏళ్ల వయసు గల యువత వాటా క్రమంగా తగ్గుతూ 2036 నాటికి సుమారు 22.7 శాతానికి చేరుతుందని అంచనాలు సూచిస్తున్నాయి. అందువల్ల ప్రస్తుత యువ జనాభాను సమర్థవంతమైన మానవ వనరుగా తీర్చిదిద్దడం అత్యవసరం. నాణ్యమైన విద్య, ఉద్యోగావకాశాలు, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక శిక్షణ, పరిశోధనలకు ప్రోత్సాహం, క్రీడా సౌకర్యాలు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

ప్రపంచానికి దిశానిర్దేశం చేసే శక్తి యువతదే!

భారతీయ యువతలో ప్రతిభకు కొదవ లేదు. సరైన అవకాశాలు, మార్గదర్శకత్వం, ప్రోత్సాహం లభిస్తే ప్రపంచవ్యాప్తంగా భారత యువత తమదైన ముద్ర వేయగలదు. ఇప్పటికే అనేక అంతర్జాతీయ సంస్థల్లో భారతీయ యువ నిపుణులు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. విశ్వవ్యాప్తంగా అన్ని రంగాల్లో భారతీయులదే పైచేయిగా నిలుస్తుంది. దేశ యువత ఎంత శక్తిమంతంగా, నైపుణ్యవంతంగా ఎదిగితే అంతగా దేశ ఆర్థిక, సామాజిక, సాంకేతిక శక్తి పెరుగుతుంది. ప్రపంచ వేదికపై భారత ప్రతిష్ఠను మరింత ఇనుమడింపజేసే సామర్థ్యం యువతకు ఉంది.

బాధ్యతతో యువత ముందడుగు వేయాలి...

యువశక్తి కేవలం ఉత్సాహం, ఆవేశం మాత్రమే కాదు.. అది బాధ్యత కూడా. దేశం పట్ల బాధ్యత, సమాజం పట్ల బాధ్యత, పర్యావరణం పట్ల బాధ్యత, భవిష్యత్ తరాల పట్ల బాధ్యత యువత గుర్తించాలి. మాదకద్రవ్యాలు, హింస, తప్పుడు సమాచార ప్రచారం, సైబర్ మోసాలు, సమయాన్ని వృథా చేసే అలవాట్లకు దూరంగా ఉంటూ విద్య, నైపుణ్యం, ఆరోగ్యం, సృజనాత్మకత వైపు అడుగులు వేయాలి. యువత ఆలోచన మారితే దేశ దిశ మారుతుంది. యువత అడుగు ముందుకు వేస్తే దేశం ముందుకు సాగుతుంది. యువత సంకల్పిస్తే అసాధ్యమనుకున్న లక్ష్యాలూ సుసాధ్యమే.జనాభా పరంగా భారత్‌కు లభించిన ఈ యువశక్తి.. అభివృద్ధి శక్తిగా మారిన రోజే భారతదేశం ప్రపంచ శక్తిగా మరింత బలంగా ఎదుగుతుంది. అందుకే.. "జెన్ జీ.. యువశక్తి ఎనలేని శక్తి.. ఇదే నేటి భారతానికి అసలైన బలం!"

–సయ్యదా ఆలియా ఇస్మత్
సీనియర్ పాత్రికేయురాలు
సెల్: 8639754985

Printed, Published and Owned by SAYED PASHA Printed at MUSKAN PRINTERS, H.No. 5-12-391/1/1, Srinivas Colony BTS Nalgonda, Dist. Nalgonda. Pin-508001, Telangana State, Published From: MUSKAN PRINTERS, H.No. 5-12-391/1/1, Srinivas Colony BTS Nalgonda, Dist. Nalgonda. Pin-508001, Telangana State. Editor: SAYED PASHA, RNI No. RNI NO. TEITEL 2010/34557, Cell: 9849758280